జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శనివారం | 28-03-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 627 పేజీలు: 4 వెల: రూ.7



కమనీయం.. రమణీయం..

సీతారాముల కల్యాణం

వాడవాడలా.. వైభవంగా .. శ్రీరామనవమి వేడుకలు

మందస, మార్చి 27(వార్త): సీతారాముల కల్యాణం బహు కమనీయంగా.. కడు రమణీయంగా.. జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ ఆలయాలు, హనుమాన్ ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని కన్నులపండువగా గ్రామాల్లో జరిపారు. వధువుగా సీతమ్మ, వరునిగా శ్రీరాముని విగ్రహాలను అలంకరించి, పురోహితులు, అర్చకులు, వేద పండితుల కల్యాణం జరిపించారు. మందసలోని శ్రీవాసుదేవ ఆలయంలో వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణం కమనీయంగా జరిగింది. భక్తులు రామ నామస్మరణ గావించగా, నవ వరునిగా రామ చంద్రుడు, వధువు సీతమ్మ మెడలో శ్రీరాముడు మాంగళ్యధారణ చేశారు. శ్రీవాసుదేవ పెరుమాళ్ ఆలయ ఆవరణ కల్యాణవేదికగా శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసు కార్యాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు సచ్చిదానందపాణి, సంతోష్ పాండే, అనిల్ పండా సీతా రాములను వధూవరులుగా చేశారు. వేదమంత్రా లు, మంగళ వాయిద్యాలు నడుమ సీతారామ కల్యా ణం కమనీయంగా జరిగింది. అనంతరం కల్యాణ అక్షింతలు, ముత్యాలను భక్తులకు పంచిపెట్టి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అంతకు ముందు భక్తులు వాసుదేవుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. కాగా, మందలంలోని శ్రీరాముని ఆలయాలు, మంటపాలు, హనుమాన్ ఆలయాలు కలిగిన గ్రామాల్లో సీతారాముల కల్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీనివాసపురం, మందస రైల్వే స్టేషన్, డిమిరియాలలో సమమివేడుకలు జరిగాయి. అదేవిధంగా హనుమాన్ ఆలయాల్లో కూడా శ్రీరామ నమమిని పురస్కరించుకుని, ప్రత్యేక పూజలు జరిగాయి.

టెక్కలిపట్నంలో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

-పగలు పూటే మట్టి దోపిడీ!-వాల్టా చట్టానికి తూట్లు

పలాస, మార్చి 27 (వార్త): పలాస మందలంలోని టెక్కలిపట్నంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతోంది. అనుమతులు లేకుండా, వాల్టా చట్టాన్ని బేఖాతరు చేస్తూ పగలు పూటే వృవ సాయ భూముల్లో భారీగా మట్టి తవ్వకాలు కొనసాగు తున్నాయి. టెక్కలిపట్నం-జలధిభద్ర రోడ్డుకు ఆనుకుని స్టైరిల్ కీర్డ్ స్కూల్ సమీపంలోని పొలాలు మాఫియాకు కేంద్రంగా మారాయి. భారీ యంత్రాలతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అడ్డంకులు లేకుండా తరలిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మట్టిని ఇటుక బట్టీలు, ప్రైవేట్ నిర్మాణాలకు అమ్ముతూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొరు శీరీష అదేశాలు జారీ చేసినప్పటికీ... క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం మొసం చేస్తున్నారన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మాఫియాకు అధికారుల నిర్లక్ష్యం.. అండగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. కోట్ల రూపాయల విలువైన మట్టి దోపిడీ జరుగుతుండగా... జిల్లా యంత్రాంగం ఎప్పుడు స్పందిస్తుందోనని ప్రజలు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు.

శ్రీరామన(సే)వమిలో హనుమంతుడు..!

మందస, మార్చి 27(వార్త): త్రేతాయుగంలో శ్రీరాముని కి వానరులు ఎంతగానో సహకరించారాయి. లంకకు వారధి కట్టడంతో పాటు రామ, రావణ యుద్ధంలో హనుమంతుడు చేసిన సాయం రామునికి ఎంతగానో సహకరించింది. శ్రీరాముడు కష్టాల్లో ఉన్నప్పుడు ఆంజనేయుడు చూపిన ధైర్యసాహసాలు రామాయణంలో ప్రతీ ఒక్కరికీ గుర్తుంటాయి. దీంతో వానరాన్ని హనుమంతుని ప్రతిరూపంలో భావిస్తుంటారు. కాగా.. శ్రీరామనవమి సందర్భంగా ఓ వానరం చూపిన ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మందస మండలంలోని సరిహద్దు ప్రాంతమైన బగడికేసుపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నగర సంకీర్తన, సీతారాముల కల్యాణం జరుగుతుండగా.. ఓ వానరం కాషాయవస్త్రంతో కూడిన పతాకాన్ని చేత పట్టుకుని.. వీధుల్లో ప్రదక్షణలు చేసింది.

కాకతాళీయమో.. శ్రీరాముని కరుణో తెలియదు కానీ.. వానరం భక్తికి భక్తులు ముగ్ధులయ్యారు. శ్రీరామ పతాకంతో చెంగు చెంగున గింతుతున్న వానరాన్ని తమ మొబైల్ ఫోన్లలో బంధించడానికి స్థానికులు ఎగబడ్డారు.

క్రీడలతో ఉద్యోగులకు మానసిక ఉల్లాసం

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అట్టహాసంగా ప్రారంభమైన

రెవెన్యూ ఉద్యోగుల క్రీడా పోటీలు

శ్రీకాకుళం, మార్చి 27 (వార్త): క్రీడలతో ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అన్నారు. జిల్లాలో రెవెన్యూ ఉద్యోగు ల్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు-2026ను శాసన సభ్యులు గొందు శంకర్, సంయుక్త కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి శుక్రవారం ఆయన కోడి రామమూర్తి స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను స్నేహభావంతో, పారదర్శ కంగా జరపాలన్నారు. ఈ పోటీలు ఉద్యోగుల్లో ఐకమత్యాన్ని, ఉత్సాహాన్ని పెం చేందుకు దోహదపడతాయన్నారు. ఎటువంటి గాయాలకు గురికాకుండా క్రీడ లను ఆడాలన్నారు. ఆటలో పోటీతత్వం కనపడాలన్నారు. చాలా సంవత్స రాల తరువాత మళ్ళీ క్రీడలు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈ సంద ర్భంగా ఆయన రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్, శ్రీకాకుళ వారిని కొనియా డారు. నిత్యం విధుల్లో ఒత్తిడితో పనిచేసే ఉద్యోగులకు క్రీడలు ఉపశమనం కలిగిస్తాయన్నారు. క్రీడలలో పాల్గొన్న ఉద్యోగులకు మెడికల్ ఎమర్జెన్సీ, ఆగు సీరు, భోజనాలు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మూడు రోజులు రెవెన్యూ ఉద్యోగులందరూ చాలా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.

శాసనసభ్యులు గొందు శంకర్ మాట్లాడుతూ క్రీడలు అందరికీ అవసరమని, మానసిక ఉల్లాసానికి, ధైర్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. 8 సంవత్సరాల తరవాత జిల్లాలో రెవెన్యూ క్రీడలు జరుపుకోవడం చాలా సంతో షంగా ఉందన్నారు. రెవెన్యూ అంతా ఒకే కుటుంబంగా ఈ కార్యక్రమం చేపట్ట డంపై ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగులందరూ విద్యార్థుల కంటే చాలా నిబద్ధతతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు.

సంయుక్త కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలు మళ్ళీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు చాలా దూరం నుంచి వచ్చారని, ఈ మూడు రోజులు ఆనందంగా క్రీడల్ని ఆడాలన్నారు. ఈ క్రీడల వల్ల జిల్లాలో రెవెన్యూ ఉద్యోగుల మధ్య మరింత స్నేహభావం ఉంటుందన్నారు. జిల్లా రెవెన్యూ క్రీడలు కలెక్టరేట్ యూనిట్, శ్రీకాకుళం డివిజన్ యూనిట్, టిక్కలి డివిజన్ యూనిట్, పలాస డివిజన్ యూనిట్ మధ్య జరుగుతోందన్నారు.

క్రీడల పోటీలు..

45 సంవత్సరాల వయస్సు పై బడిన ఉద్యోగులకు డిస్క్స్ త్రో, షాట్ పుట్, వాకింగ్ రేస్,క్యారమ్స్ (సింగిల్స్), క్యారమ్స్ (డబుల్స్-జంటలు), టెన్నికాయిట్ (సింగిల్స్), టెన్నికాయిట్ (డబుల్స్-జంటలు), స్విమ్మింగ్ (50 మీటర్స్,జావెలిన్ త్రో, షటిల్ బ్యాడ్మింటన్ (సింగిల్స్), షటిల్ బ్యాడ్మింటన్ (డబుల్స్-జంటలు), చదరంగం పోటీలు నిర్వహిస్తారు.

45 సంవత్సరాలలోపు ఉద్యోగులకు ..

100 మీటర్ల పరుగు పందెం, 200 మీటర్ల పరుగు పందెం, 400 మీటర్ల పరుగు పందెం, 4x100 రిలే, షాట్ పుట్, షాట్ పుట్, డిస్క్స్ త్రో, జావెలిన్ త్రో, లాంగ్ జంప్, ఈత (50 మీటర్లు), టెన్నికాయిట్ (సింగిల్స్), టెన్నికాయిట్ (డబుల్స్-జంటలు), క్యారమ్స్ (సింగిల్స్), క్యారమ్స్ (డబుల్స్-జంటలు), షటిల్ బ్యాడ్మింటన్ (సింగిల్స్), షటిల్ బ్యాడ్మింటన్ (డబుల్స్-జంటలు) నిర్వ హించనున్నారు. వివిధ కేటగిరీలకు సంబంధించి ఉద్యోగులకు కబడ్డీ, వాలీ బాల్, తాడు లాగే పోటీ, క్రికెట్, త్రో బాల్, మ్యూజికల్ చైర్స్, నిమ్మకాయ-చెంచా, స్విమ్మింగ్ నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ డి.పృథ్వీరాజ్ కుమార్, శ్రీకాకుళం, టిక్కలి, పలాస రెవెన్యూ డివిజన్ అధికారులు కె.సాయి ప్రభాస్, యం. కృష్ణ మూర్తి, ఆర్.అప్పలరాజు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సూర్యనారాయణ, సివిల్ సప్లై డీఎం టి.వేణుగోపాల్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ యం.లావణ్య, ఏపీఆర్ఎస్ఏ స్టేట్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోస్యేషన్ డిప్యూటీ కలెక్టర్ సెక్రటరీ పీపీఎన్ రాజు, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోస్యేషన్ డిప్యూటీ కలెక్టర్ ప్రెసిడెంట్ కె.శ్రీరాములు, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోస్యేషన్ డిప్యూటీ కలెక్టర్ నార్త్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఐ.బింగారావు, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోస్యేషన్ ట్రెజరర్ మురిశీధర్ నాయక్, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోస్యేషన్ డిప్యూటీ కలెక్టర్ అసోస్యేషన్ నేత యం.గణపతిరావు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నచౌదరి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

మందస, మార్చి 27(వార్త): తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గం సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్నచౌదరికి జన్మదిన శుభాకాంక్షలను క్వస్టర్ ఇన్ఫ్రా ముంజేటి చంద్రశేఖర్ తెలిపారు. మందసలో చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ మార్చి 28 (శనివారం)న వెంకన్నచౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. అభివృద్ధి ప్రదాతగా పేరు తెచ్చుకున్న టీడీ పుట్టిన రోజు వేడుకలు మందస మండలంలో విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. శ్రీవాసుదేవ పెరుమాళ్ళున్ ఆలయం తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బాపన దుర్యోధన, ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. పలాస ఎంఎల్ఏ గౌతు శిరీష, వెంకన్నచౌదరి కుటుంబం పేరట అర్చనలు, అభిషేకాలు చేస్తామన్నారు. అనంతరం మధ్యాహ్నం 12గంటల నుంచి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యకర్తలను ఆదరించే టీడీ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

టున్నా కుటుంబానికి పరామర్శ

కంచిలి, మార్చి 27(వార్త): ఎచ్చెర్ల పల్లి పంచాయతీ దాలేశ్వరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నేత టున్నా ప్రధాన్ తల్లి కర్తల శకటేవి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, సర్పంచ్ కొనపల సురేష్, ఎంపీటీసీ సభ్యురాలు విశ్వనాథం, కొల్లాపు సర్పంచ్ ప్రతినిధి పైల లక్ష్మీనారాయణ తదితరులు శుక్రవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

గేట్ ర్యాంకర్ హర్ష కాళికి సత్కారం

కవిటి, మార్చి 27 (వార్త): శ్రీకాకుళం డ్రీవుల్ బిల్డ్ విద్యార్థి ప్రియ హర్షకాళికి క్యాంపస్ రూపమాన్యం సత్కరించారు. ఇటీవల విడుదలైన గేట్ ఫలితాల్లో 1091 ర్యాంక్ సాధించిన విషయం తెలిసిందే. ప్రతిభ సాధించినందుకు మెమెంటో అందించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరాలని యాజమాన్యం ఆకాంక్షించారు. హర్ష కాళీ స్వగ్రామం కవిటి మండలం ముత్తాల పేట. ఈ సందర్భంగా తల్లిదండ్రులు గ్రామస్తులు స్నేహితులు హర్షకాళిని అభినందనలతో ముంచెత్తారు.

శాస్త్రోక్తంగా శ్రీరామ జనన పూజలు

ఇచ్ఛాపురం, మార్చి 27 (వార్త): ఇచ్ఛాపురంలోని రామాలయమైన కోదండరామ స్వామివారి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగాజనన వేడుకలు ఘనంగా జరి గాయి. ఆలయ ధర్మకర్త పత్తి శ్రీలక్ష్మి, సాకేత్ ల పర్యవేక్షణలో శుక్రవారం వేకువ జామున సుప్రభాతసేవ, నిత్యారాధన అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేసి, అభి శ్రీరామ జనన ఘట్టాన్ని అర్చకులు ఎస్.వద్దకుమార్ ఆచార్యులు వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం జరిపించారు. పాలు, పంచామృతాలు, పెరుగు, ఫలరసాలు, తేనె సుగంధద్రవ్యాలతో మూలవిరాట్ కు శాస్త్రోక్తంగా అభిషేకాలు జరిగాయి. శ్రీరామచంద్రోయ ఘట్టాలను అర్చకులు భక్తులకు వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోదండరామస్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులను జరిపించారు. కాగా శనివారం శ్రీసీతాదేవి కళ్యాణవేడుకలు ఉదయం 10గంటలకు ప్రారంభమౌతాయని, అదివారం ఉదయం శ్రీరామపట్టాభిషేక మహోత్సవంతో శ్రీరామనవంత నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ధర్మకర్తలు తెలిపారు.

కొత్త వీధిలో మజ్జిగ వితరణ

ఇచ్ఛాపురం మార్చి 27 (వార్త): శ్రీరామనవమి సందర్భంగా వి.కే.పేట, కొత్త వీధిలో గల అభయాంజనేయ విగ్రహం వద్ద ఉపాధ్యాయుడు నరేంద్ర నాథ్ పట్నా యక్ అధ్యక్షతన నిర్వాహకుడు అశోక్ కుమార్ పందా నే ఉదయం పూజ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం మధ్యాహ్నం కొత్త వీధి యువత గురిడాన హేమా, బింగ, కుసేష్, సంతోష్, శంకర్ దాస్ , మహేష్, సోనూ పంధా, కళ్యాణి సాహు, గురిడాన వెంకి, నాని ఆదారి ల చే మజ్జిగ వితరణ చేపట్టారు.సాయంత్రం సంధ్య వేరతి సందర్భంగా స్థానిక 22 వ వార్డు కౌన్సిలర్ కళ్ళ దిలీప్ యాదవ్ కుటుంబ సభ్యులచే భక్తులకు పులిహోర చక్రపొంగలి ప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులు ఎక్కువ మంది భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారీ వాహనాలకు జరిమానా

ఇచ్ఛాపురం, మార్చి 27 (వార్త): ఇచ్ఛాపురం పాత జాతీయ రహదారిపై ఉదయం 8 నుంచి రాత్రి 8 లోపు ప్రవేశించే భారీ వాహనాలకు జరిమానా విధిస్తునట్లు టౌన్ ఎస్ఐ ఎం.ముకుందరావు చెప్పారు. ఆంక్షలు ఉల్లంఘించిన వాహనానికి 2035 రూపాయలు ఫైన్ విధించినట్లు చెప్పారు.

మందస పొందరలకు న్యాయం చేయండి

-ఎమ్మెల్యే శిరీషాకు వినతి అందజేత

మందస, మార్చి 27(వార్త): మందసలోని పొందర వీధి నివాసితులకు న్యాయం చేయాలని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషను కోరారు. ఉమేదరకు తమ సమస్యల పరిష్కారం కోసం చారంతా శిరీషను కలిసి వినతిపత్రం అందజేశారు. రాజుల కాలం నుండి తమ తాతలు, తండ్రులు నివసిస్తున్న, ఇళ్లలోనే ప్రస్తుతం తాము నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. పందాయితీ పన్నుల క్రమంగా చెల్లిస్తున్నామని వివరించారు. అటవీరంగ ఎంబేసిలో భూములలో కూరగాయలు పండించుకుని జీవనాధారంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ భూములకు సంబంధించి కొన్ని సంవత్సరాల క్రితం ఆ భూములను జీయోర్ ట్రస్ట్ తీసుకోవడం జరిగిందని, అప్పటి నుండి అర్హత శిస్తులు చెల్లించాలని ఒత్తిడి చేయడం, కేసులు చేయడం జరుగుతోందన్నారు. భూములు, ఇళ్ల నుండి ఖాళీ చేయమని హెచ్చరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను విన్న ఎంఎల్ఏ స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పైకోర్టులో ఒక లాయర్ ద్వారా నోటీసులను పంపేలిస్తామని చెప్పినట్లు వారు తెలిపారు. అనంత సమస్య ఎమిటో తెలుసుకొని బాధితులకు తగ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సెప్పారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి సంతోష్, నిరంజన్ జెపాలా సింహాచలు బాడిక్క, వాసుదేవ జెపాలా, నలంద జెపాలా, అర్జున జెపాలా, సనస్వతి బాడిక్క, బృందావతి జెపాలా, తిలోత్తమ బాడిక్క, పొందరవీధి మహిళలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



పలాస, మార్చి 27 (వార్త): కాశీబుగ్గలోని శ్రీ సీతా రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరామ చంద్ర మూర్తిని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించారు. శ్రీరామ చంద్రుని దర్శనానికి తెల్లవారుజామ నుంచే భక్తులు బారులు తీరారు. సీతారాముల నిజరూప దర్శనానికి భక్తులు పోటెత్తారు. పలాస - కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు పరిసర ప్రాంతాల్లోని భక్తులు తరలి రావడంతో కూడెత్తి కిటకిటలాడాయి. శ్రీరాముడి నిజరూప దర్శనాన్ని భక్తులు తిలకించి పులకించారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా అలంకరించారు. జై శ్రీరామ్..జై.శ్రీరామ్.. నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు, అర్చనలు చేసి తరించారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం వేళల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులకు అన్న సంతర్పణ తో పాటు సకల సౌకర్యాలు కల్పించారు.

చితంబరేశ్వర అండర్-19 క్రికెట్ టోర్నమెంట్

ఇచ్ఛాపురం మార్చి 27 (వార్త): ఎం.తోటూరు గ్రౌండ్ లో చితంబరేశ్వర అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు.జి వై సి సి యూత్ ఆధ్వర్యంలో బ్యాన్స్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఇదిూజకవర్గ స్థాయిలో 16 జట్లులు పాల్గొన్నాయి.ముఖ్య అతిథులు గా డాక్టర్ ఉతల శేషు యాదవ్ మాజీ కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్, కాళ్ల జయదేవ్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

ఇచ్ఛాపురం మార్చి 27 (వార్త): శ్రీరామ మందిరం, దాసన్నపేట వద్ద శ్రీరామ పట్టాభిషేకం దివ్య శ్రీశ్రీశ్రీ తేజేశ్వర శర్మ ఆధ్వర్యంలో వల్లంపాటి రోహిత్, మీలీ దంపతులచే ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పనంత నవరాత్రి ఉత్సవాలు ముగిసాయి. సాయంత్రం భజన కాలక్షేపం పదాల పారాయణతో బృందం చే నిర్వహించారు. చిన్నారి ఆనందరావు కుమారులచే నవరాత్రుల కలశ స్థాపన ఉద్వాసన జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణములు ముమ్మూరు వజ్రపు రామకృష్ణ సోదరులు, బోయిన హరి దంపతులు, తెల్లి కోదండరావు దంపతులచే జరిగింది. ముమ్మూరు పట్టాభిషేకం దా. వెల్లా సంతోష్ దా. నీలిమ దంపతులు, గంటేటి ప్రభాత్ సోదరులు, వల్లంపాటి నారాయణమూర్తి రంతులచే నిర్వహించారు. రామాయణం పై క్విజ్ లో పాల్గొన్న సర్పలతో తదితరులు ఉరోజు బహుమతులు పొందారు. కమిటీ సభ్యులను శేష వస్త్రాలతో తేజేశ్వరశర్మ సు సత్కరించారు.

పశువుల అక్రమ రవాణా... వాహనం స్వాధీనం

ఆలమూరు, మార్చి 27 (వార్త): అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేశారు. సాధారణ తని ఖీలో భాగంగా ఈ వ్యవహారం బయటపడింది. ఆలమూరు ఎస్సై ఎ. అశోక్ బాబు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం సాయంత్రం చల్లపాలెం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా బలద సంత నుంచి నారాయణపేట సంతకు ఆరు పశు వులతో వెళుతున్న టాటెర్ వాహనాన్ని గుర్తించారు. అనుమానం కలిగిన పోలీసులు వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేయగా అక్రమ రవాణా జరుగుతున్నట్లు తేలింది. వెంటనే పశువులను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలించారు. వాహనాన్ని సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

సూక్ష్మ కళాకారుడి ప్రతిభ..
సూక్ష్మ బంగారం విల్లు తయారీ

పలాస, మార్చి 27 (వార్త): శ్రీరామనవమి సందర్భంగా బంగారు సన్న విల్లు తయారుచేసి అయోధ్యే శ్రీరామనవమి అనే తెలుగు అక్షరాలను చాలా అద్భుతంగా రాసి రామభక్తిని చాటి చెప్పారు. పలుచటి బంగారం రేకు పైన ఎటువంటి ఆతుకులు లేకుండా కేవలం 100 మీల్టీ గ్రాములు బంగారాన్ని ఉపయోగించి పలాస మండలం కాశీబుగ్గ గాంధీనగర్ కు చెందిన కళాకారులు కొత్తపల్లి రమేష్ ఆచారి కళాకారుడు తయారుచేసిన శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులు కైవసం చేసుకొని, ప్రతిభ చాటుకున్నారు. సూక్ష్మ కళాకారు నుంచి మరో కళాఖండం రూపుతుంత చెందింది. దాని ఎత్తు సెంటీమీటర్, వెడల్పు రెండు సెంటీమీటర్లుగా తెలియజేశారు. ఈ సూక్ష్మ రామ విల్లు తయారు చేయడానికి ఐదు గంటల సమయం పట్టినట్లుగా కళాకారులు తెలియజేశారు. రమేష్ సన్న విల్లును చూసి స్థానికులు పలువురు ప్రశంసించారు.

సిక్కోలులో సేవా స్ఫూర్తితో రామ్‌చరణ్ బర్త్‌డే వేడుకలు

- పండుగ వాతావరణంలో నిర్వహణ
- రక్తదానం చేసిన చెర్రీ అభిమానులు
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ వర్మ
- కేక్ కట్ చేసిన అఖిల భారత చిరంజీవి యువత వల్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను
- అరసవల్లి, విజయదుర్గా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

శ్రీకాకుళం, మార్చి 27 (వార్త): గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవ వేడుకలు శ్రీకాకులంలో శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగాయి. తమ అభిమాన నటుడు రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలను అభిమానులు శ్రీకాకుళంలో సంబరంగా సెలబ్రేట్ చేసారు. రామ్ చరణ్ యువశక్తి శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుకలు అట్టహాసంగా సాగాయి. శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డులో గల న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు లో రామ్ చరణ్ అభిమానులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరాన్ని సీనియర్ జర్నలిస్టు ఎం. సుధీర్ వర్మ అఖిల భారత చిరంజీవి యువత వల్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను, ఉత్తరాంధ్ర కార్యదర్శి వైశ్యరాజు మోహన్ ,టుకలాపు నాగరాజులతో కలసి ప్రారంభించారు. రక్తదానం చేసిన మెగా అభిమానులకి మెడల్స్ ,సర్టిఫికేట్లు,జ్ఞాపికలను అందజేసారు. న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ మణికంత ఆధ్వర్యంలో సిబ్బంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. అనంతరం రామ్ చరణ్ ,మెగా అభిమానుల హార్దిద్రానాల మధ్య కేక్ ను అఖిలభారత చిరంజీవి యువత వల్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ,దళిత సంఘాల జెపిసి నేత దా. కంత వేణుతో కలసి కేక్ కట్ చేసి అభిమానులకి అందజేసారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ రామ్ చరణ్ యువశక్తి రాష్ట్ర అధ్యక్షుడు శివ చెర్లి ఇచ్చిన పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా రామ్ చరణ్ యువశక్తి ప్రతినిధులు గ్లోబల్ స్టార్ జన్మదినోత్సవ వేడుకలను ప్రతి ఏడాదిలాగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించరం జరిగిందన్నారు. అన్నదాన చిరంజీవి ఇచ్చిన స్ఫూర్తితో రామ్ చరణ్ అభిమానులు రక్తదానం చేయడం అనందంగా ఉందన్నారు. రక్తదాతలే ప్రాణదాతలని అపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో మేము సైతం అంటూ రామ్ చరణ్ అభిమానులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.రామ్ చరణ్ నటించిన పెద్ది సినిమా భారీ విజయం అందుకోవడం ఖాయమని ఆకాంక్షించారు. ఇప్పటికే విడుదలైన పాటలు వాటిలో రామ్ చరణ్ చేసిన డ్యాన్స్ లు ప్రేక్షకుల అభరణ పొందాయన్నారు. పెద్ది సినిమా హుపర్ డూపర్ హిట్ అవుతుందని తైక్వాండో శ్రీను ధీమాను వ్యక్తం చేసారు.

ఆదిత్యుని ఆలయంలో ప్రత్యేక పూజలు

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు ప్రత్యేక పూజలు చేసారు. ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు రామ్ చరణ్ పై ఉండాలని , నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని వారంతా వేడుకున్నారు. అలాగే నగరంలోని నానుబాలపీలో ఉన్న విజయదుర్గా అమ్మవారి ఆలయంలో కూడా రామ్ చరణ్ పేరుతో పూజలు చేయించారు. అమ్మలగన్న అమ్మ విజయదుర్గమ్మ ఆశీస్సులు రామ్ చరణ్ కి ఉండాలని జీవితంలో ఆయన మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలు చేసారు. ఈ కార్యక్రమాలలో రామ్ చరణ్ యువశక్తి ప్రతినిధులు సిద్దూ, సాయి మోహన్, కళ్యాణ్, శివచేర చర్రి , హేమంత్ , పార్థు , హేమ శేఖర్ లపాటు అల్లు అర్జున్ అభిమానుల సంఘం అధ్యక్షులు సనీక్ , రమణారెడ్డి ,కిల్లి గిరి కళ్యాణ్ అభిమాన సంఘ ప్రతినిధులు గొల్లి కిరణ్ ,కిరణ్ రెడ్డి, విజయ్ ,పెయ్యల రంజీత్,సాయి దుర్గ తేజ్ అభిమానం సంఘం అధ్యక్షుడు జోగాపతి వంశీ, వరుణ్ తేజ్ అభిమాన సంఘం అధ్యక్షుడు తీర రాజు,మురళీ తదితరులు పాల్గొన్నారు.

రేపు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

ఆమదాలవలస, మార్చి 27 (వార్త): ఆమదాల వలసలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొర్రకోట రోడ్డు లో గల శ్రీనివాస కళ్యాణమండపం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవికుమార్ పాల్గొంటారు. నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కన్వీనర్లు, కో- కన్వీనర్లు, పార్టీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

ఘనంగా భోళాశంకర విగ్రహ ప్రతిష్ఠ

ఇచ్ఛాపురం, మార్చి 27 (వార్త): మండపల్లి పంచాయతీ బుడ్డేపు పేట సాయి బాబా మందిరం లో భోళా శంకర విగ్రహోన్నతి ఘనంగా ప్రతిష్ఠించారు.సర్పంచ్ పిట్ట శశిరేఖా, మామయ్య రెడ్డి దంపతులు ఈ విగ్రహోన్నతి అందించారు.మహా దీప స్థాపన, విగ్రహం పూజా అగ్ని స్థాపన నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు.ఎమ్మెల్సీ నర్తు రామారావు ఈ పూజల్లో పాల్గొన్నారు.

వైదిక వైభవంతో కూర్మ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు



జలుమూరు, మార్చి 27 (వార్త): వైదిక సంప్రదాయాలకు ప్రసిద్ధిగాంచిన జలుమూరు మండలం కూర్మ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయి భక్తి భావంతో కళకళలాడింది. శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామనామ సంకీర్తనలు, భజనలతో గ్రామం అంతా మార్మోగింది. గ్రామ ప్రజలు, భక్తులు సమిష్టిగా పాల్గొనడంతో ఈ వేడుకలు మరింత వైభవంగా కొనసాగినట్లు నిర్వాహకులు తెలిపారు.

కరణంపేటలో దుర్గాదేవి పండుగ

పోలాకి, మార్చి 27 (వార్త): నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం డి.యల్.పురం పంచాయతీ కరణంపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి (నర్సమ్మగళం) అమ్మవారి పండుగలకు ఐసీసీ పార్టీ ఇంచార్జ్ లంగ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. రాజమహేంద్ర జగదీష్ ఆధ్వర్యం మేరకు కార్యక్రమానికి విస్తేసిన ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.యల్.పురం గ్రామ జనసైనికులు చంటి, రఘు, జగదీష్, బి.రమేష్, జి.రమేష్, వెంకటరమణ, ఆనిరెనాయుడు, ధర్మ, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో అభయ కోదండరామ స్వామి వార్షికోత్సవం

సారవకోట, మార్చి 27 (వార్త): వెంకటాపురంలో శ్రీ శ్రీ శ్రీ అభయ కోదండరామ స్వామి దేవాలయ 38వ వార్షికోత్సవం మరియు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్జున హాజర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చల్లవానిపేట పిఎసిఎస్ చైర్మన్ దుంగ స్వామిబాబు, సర్పంచ్ కొర్ను హేమంత్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు రామ్ అరినాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మదనాపురంలో శ్రీరామనవమి

సారవకోట, మార్చి 27 (వార్త): మదనాపురం పంచాయతీలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి 20వ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు మొండ దాసునాయుడు, రాష్ట్ర టీడీ సెల్ సెక్రటరీ ధర్మాల తేజ కార్యక్రమానికి హాజరై సీతారాములు వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మదనపురం మాజీ సర్పంచ్ కొనారి సింహాచలం, సారవకోట పిఎసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

సరుబుజ్జిలి, మార్చి 27 (వార్త): సరుబుజ్జిలి మండలంలో తెలికిపెంట పంచాయతీ అగ్రహారంలో ఆలయంలో భక్తిశ్రద్ధలతో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి, పెద్ద ఎత్తున భక్తులు హాజరై, రామస్మరణతో విజయవంతం చేశారు.కార్యక్రమంలో, ఎన్డీ కన్వన్షన్ చైర్మన్ కొర్ను మోహన్ రావు కళావతి దంపతులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్న దాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జక్కో కన్వన్షన్ చైర్మన్ తంగి రామకృష్ణారావు, తెలికి పెంట పంచాయతీ సర్పంచ్ అప్పర్తి , గ్రామ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తమ్మినేని సీతారాంను పరామర్శించిన కృష్ణదాస్

నరసన్నపేట, మార్చి 27 (వార్త): మాజీ శాసనసభాపతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తమ్మినేని సీతారాంను మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లో తమ్మినేని సీతారాంకు విస్తృతాతి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన ఆమదాలవలసలోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మాన కృష్ణదాస్ ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమ్మినేని సీతారాం త్వరగా పూర్తి ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని ధర్మాన కృష్ణదాస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పీరాట శిలక్, వైఎస్ఆర్ సీపీ నాయకులు అరంగి మురళీధర్, రాజాపు అప్పన్న, కనపల అరవింద్ పాల్గొన్నారు.

గిరిజనులపై ఎంఎల్‌ఏ అశోక్ అనుచిత వ్యాఖ్యలు తగవు

మండస, మార్చి 27(వార్త): ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ వ్యాఖ్యలు గర్హనీయం శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఒరియా సమన్వయపై చర్చించడానికి వెళ్ళిన గిరిజనులపై ఎంఎల్‌ఏ బెందాళం అశోక్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని గిరిజన సంఘాలు, రైతు కూలీ సంఘాలు అన్నారు. మండస మండలంలోని జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గం అసన సభ్యుడు బెందాళం అశోక్ బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో కోరారన్నారు. ఈ విషయమై ఎంఎల్‌ఏ కార్యాలయంలో బెంతు ఒరియాలను గిరిజన జాబితాలో చేర్చారని ఓ అధివారీ యువకుడు అడిగిన ప్రశ్నలకు ఎంఎల్‌ఏ విపరణకు ఇస్తుండగా మాట మాటకు వాగ్గారం జరిగిందన్నారు. యువకుడిపై ఎంఎల్‌ఏ ఆగ్రహించి, ఆయన చేసిన అసంబద్ధ వ్యాఖ్యలకు, గిరిజనులపై హాఫ్ మైండ్, ఛాన్సర్ లాంటి పురుష పదజాలాలు అధివాసులపై వాడడం సరికాదన్నారు. అదేవిధంగా బూతులతో లోకజ్ఞానం ఎరుగని దద్దమ్మలు అని కించపరిచారన్నారు. గిరిజనులతో అనుచితంగా ప్రవర్తించిన ఎంఎల్‌ఏ బెందాళం అశోక్ గిరిజనులు క్షమాపణ చెప్పాలని, లేదంటే గిరిజన సంఘాలు, రైతు కూలీ సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అసంబద్ధ వ్యాఖ్యలను ఖండిస్తూ క్షమాపణలు చెప్పాలని గిరిజన శక్తి సంక్షేమ సంఘం, రైతు కూలీ సంఘం డిమాండు చేస్తున్నామన్నారు. శ్రీకాకుళంలో జరిగిన గిరిజన ర్యాలీ గుర్తు చేసుకొంటే మందిరని, లేకుంటే మా జాతి కోసం దేనికైనా సిద్ధమే అని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నరసింహారావు, కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు శాంతారావు, బాలకృష్ణ, మాజీ సర్పంచ్ జగ్గారావు, పాపారావు, సర్పంచ్ సుధాకర్, తులసిరావు, గోపాల్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణరావు, రైతుకూలీ సంఘం రాష్ట్ర నేత కోనేరు రమేష్ తదితరులు ఉన్నారు.

రష్మిత మహంతికి డాక్టరేట్

-అప్లయిడ్ మేథ్స్ లో రష్మితకు పీహెచ్ డీ
- అవార్డు ప్రదానం చేసిన గవర్నర్ నజీర్

మండస, మార్చి 27(వార్త): పురుషులతో పోటీ పడుతూ మహిళలు కూడా తామేమీలో నిరూపిస్తున్నారు. అతాంలలో సగపుపుతున్నారు. కృషి ఉంటే ఏదైనా సాధించగలమని నిరూపిస్తున్నారు. రష్మిత మహంతి అనే మహిళ ఒడియా మీడియంలో చదవివున్నప్పటికీ పట్టుదలతో అప్లయిడ్ మేథ్స్ పీహెచ్ డీ సాధించారు. రష్మిత మహంతి మండస మండలంలోని మామిళాపాడు పంచాయతీ, శ్రీనివాసపురం చెందినవారు.చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న రష్మిత మెథ్స్ అంటే ఇష్టం. దీంతో ఇంటర్, డిగ్రీలలో మేథ్స్ ఎంచుకున్నారు. ఆనెట్ లో 17వ ర్యాంకు సాధించి, ఎంఎస్సీ చేశారు. ఎంఎస్సీలో అప్లయిడ్ మేథ్మెటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన రష్మితకు పీహెచ్ఏ చేయడానికి ఉచితంగా సీటు అవకాశం వచ్చింది. జెఆర్ఎఫ్-ఎస్ఆర్ఎఫ్ కూడా పొందారు. ఇండియాలో ఎక్కడైన పీహెచ్ఏ చేసుకోవడానికి అవకాశం వచ్చినప్పటికీ విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీలో ఆమె ఎంచుకుని, కంట్రిబ్యూషన్స్ టు ఫ్రాక్షనల్ ఆర్డర్ ఇంటిగ్రల్ బౌండరీ వేల్యూ ప్రాబ్లెమ్స్ అనే అంశంపై ప్రొఫెసర్ జి.రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో రష్మిత రిసెర్చ్ చేశారు. 200 పేజీలతో ఆమె ఒక పుస్తకాన్ని రూపొందించారు. దీంతో రష్మితకు డాక్టరేట్‌ను ఆంధ్రా యూనివర్సిటీ అందించింది. గవర్నర్ అబ్దుల్ నజీమ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను ఆమె అధికారికంగా అందుకున్నారు. ఓ మారుమూల గ్రామం.. సామాన్య దంపతులు రామచంద్రమహంతి, సరస్వతిమహంతకు జన్మించిన రష్మిత కృషి, పట్టుదల, పోటీతత్వం, అంకితభావంతోనే పీహెచ్ డీని సాధించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత, మూలిపాడు సర్పంచ్ గుసిని వెంకటరావు, ఉపసర్పంచ్ రామచంద్రమహంతి, మాజీ సర్పంచ్ గౌరహరిమహంతి గ్రామపెద్దలు డాక్టర్ రష్మితను అభినందించారు. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రసుతం రష్మిత విజ్ఞాన మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రష్మిత జాతీయ వార్త ప్రతినిధితో మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జేపీ రాజశేఖర్, గైడ్ గా ప్రొఫెసర్ జి.రాజేంద్రప్రసాద్ సహకారంతోనే పీహెచ్ డీ సాధించగలిగానని ఆమె తెలిపారు.

వాసుదేవ ఆలయ అర్చకుడు పురుషోత్తం ఆకస్మిక మృతి

మందస, మార్చి 27(బ్రా): శ్రీవాసుదేవుని అర్చకుల్లో ఒకరైన పురుషోత్తం స్వామి అకస్మికంగా మరణించారు. మందస పట్టణంలోన శ్రీవాసుదేవరుమాకు ని ఆలయంలో చాలా ఎళ్లు పండితునిగా..అర్చకునిగా పని చేశారు. ఇతర ప్రాంతానికి చెందిన పురుషోత్తం మందస ఆలయంలో పని చేసినప్పుడు అందరితో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వాసుదేవుని ఆలయంలో పూజలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులకు సువర్చితులయ్యారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఆయన చేసిన సేవలు, చూపిన భక్తిభావం భక్తులకు గుర్తించిపోకుండి. తక్కువ వయస్సులోనే ఆయన మరణించడం పట్ల భక్తుల విచారం వ్యక్తం చేశారు. పురుషోత్తంస్వామి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదేవిధంగా శ్రీవాసుదేవసేవాసమితి ప్రతినిధులు, ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు, వేదపండితులు, ప్రధానఅర్చకులు గోపినంబళ్ల దామోదరాచార్యులు, శాశాయి కిషోర్ కుమార్, జల్లు కాళీచరణ్, గొర్లి కుశలాబా, జామి ప్రసాదరావు, వాయలపల్లి నారాయణరావు, దేవరశెట్టి మార్కండేయులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. పురుషోత్తం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా.. పురుషోత్తంస్వామి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన భార్యతో అందరిపై ఉండని శాసనాపతి కిషోర్ కుమార్ పిలుపునివ్వారు. దీంతో దాతలు స్పందిస్తూ.. పురుషోత్తం కుటుంబానికి సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. వాసుదేవుని సన్నిధిలో సేవలు చేస్తూ.. స్వామివారికి అర్చకుడైన పురుషోత్తం లేనిలోటు తీర్చలేనిదని ఆలయ ప్రధాన అర్చకులు కూర్మాచార్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట, మార్చి 27 (బ్రా): "సీతారాముల కళ్యాణం లోకానికి క్షేమం... శ్రీరామనవమి సత్యం, ధర్మం, ఓర్పు కలిసిన జీవన మార్గం" అని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ మేరకు పేర్కొన్నారు. నరసన్నపేట జుట్టూ కళాసీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకంటే దేవనాసిపేటలోని రామాలయాన్ని కూడా సందర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చనతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీరామనవమి హిందూ సంప్రదాయంలో అత్యంత ముఖ్యమైన పండుగగా పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ భగవంతుని ఆరాధించి సన్మార్గంలో నడవాలని ఎమ్మెల్యే పిలుపునివ్వారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ జామి వెంకట్రావు, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ గొర్లి భాస్కరరావు, పంతళూర దిక్షిణ్యూనిటీ కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ తదితరులు, మండల--పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జుట్టూ కళాసీ యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామాలయాల సందర్శనలో దాసన్న

నరసన్నపేట, మార్చి 27 (బ్రా): శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ నరసన్నపేట పట్టణంలోని దేవనాసిపేట రామాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అలాగే కళాశీల యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామాలయ మండపాన్ని దర్శించనందతో పాటు, పురుషోత్తం నగర్ కాలనీ, పోలాకి మండలం పబ్బగం గ్రామం, పోలాకి గ్రామ ఎస్సీ కాలనీలోని రామాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీల అరంగి మురళీధర్, ముద్దాల బైరాగినాయుడు, రాష్ట్ర కార్యదర్శి కంచిత రాజశేఖరరావు, రాష్ట్ర పాండర కూరకుల విభాగం అధ్యక్షులు రాజప్ప అప్పన్న, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, నియోజకవర్గ పందాయితీలాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కణ్ణెపల్లి లక్ష్మణరావు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్, బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి సర్పంగారావు, సాంస్కృతిక అధ్యక్షులు పట్టా లాగూర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సతివాడ రామినాయుడు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బద్దీని ఈశ్వరరావు, సర్పంచ్ బురెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

గిరిజన సమాజానికి ఎమ్మెల్యే అశోక్ క్షమాపణ చెప్పాలి

మందస, మార్చి 27(బ్రా): ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇటీవల అదివాసీ(గిరిజన) సమాజంపై చేసిన అనుచిత, అసమాంతర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గిరిజన జక్కు వేదిక మందస మండలం అధ్యక్షుడు ఎస్.బిబ్బుబాబు(నీలకంఠం) అన్నారు. మందసలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు తన దేవవు ప్రాథమికవాసులని, వారి గౌరవం, హక్కులను కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ప్రజాప్రతినిధిగా ఉండి, గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో విభేదాలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని, ఎమ్మెల్యే బెందాళం అశోక్ వెంటనే తన వ్యాఖ్యలకు వెంక్షి తీసుకుని, గిరిజన సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన సమాజం బహుజన ఆదోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడదని, ఈ విషయంపై ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట గిరిజన పెద్దలు ఉన్నారు.

సొంత నిధులతో తాగునీరు సరఫరా

పలాస, మార్చి 27 (బ్రా): పలాస మండలం బ్రాహ్మణతర్ర గ్రామంలో కూటమి నాయకులు సొంత నిధులతో మంచినీటి ట్యాంకులతో నీటిని సరఫరా చేశారు. గత ఐదు రోజులుగా ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు మరమ్మతులకు గురి కావడంతో మంచి నీటి కొళాయి నుంచి సరఫరా ఆవుతున్న తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామ ప్రజలు తాగునీరుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకు వెళ్ళి కూటమి నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ప్రతినిధి, పలాస యూనిట్ కో కన్వీనర్ ఆళ్ల కృష్ణారావు, తన సొంత నిధులతో నాలుగు ట్యాంకుల ద్వారా ఇందిరా కాలనీ, పెద్దవీధి, నడిమి వీధి, పాండర వీధి, బ్రాహ్మణ వీధుల్లో మంచినీటిని సరఫరా చేశారు. ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేసే వరకు ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఉచితంగా నీటి ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. నీటి ఎద్దడి ఉన్న సమయంలో ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయడం పట్ల పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వజ్జి యాదగిరి, ఎస్ఎంపి స్కూల్ చైర్మన్ తామాడ మోహన్రావు, పలాస టౌన్ విశ్వబ్రాహ్మణ ఉపాధ్యక్షుడు శాసనపురి వెంకటరావు, అల్లాడ కృష్ణారావు గరికి. కృష్ణారావు, కొప్పారు. ధర్మారావు, పాండర. భగవాన్ పట్నాన.సంతు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో కోదండరాముని కళ్యాణోత్సవం

జలుమూరు, మార్చి 27 (బ్రా): యలమంచిలి (కొండ కామేశ్వరపేట) లోని శ్రీ కోదండరామ ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా 29వ కళ్యాణ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. శుక్రవారం ఉదయం జరిగిన కళ్యాణోత్సవాల్లో భాగంగా వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నవారిపేట పిఎసిఎస్ చైర్మన్ దుంగ స్వామిబాబు, చంచల అప్పారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలపై సైకిల్ యాత్ర

-డొంకూరు నుంచి తిరుపతి తడ వరకు గుడాల ప్రసాద్ 700 కి.మీ. సాహస యాత్ర

-కపాసుకుద్ది యువకుని ప్రయాణం

-మత్స్యకారుల సమస్యలు ప్రభుత్వానికి నివేదన

మందస, మార్చి 27(బ్రా): మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ఓ యువకుడు నిర్ణయం తీసుకున్నాడు. రోడ్డు ప్రయాణం కన్నా తీర ప్రాంత ప్రయాణమే మేలని భావించి.. తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఇచ్ఛాపురం మండలంలోని డొంకూరు గ్రామం నుంచి తిరుపతి జిల్లాలోని తడ వరకు 700 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర మొదలుపెట్టాడు కపిలి మండలంలోని కపాసుకుద్ది గ్రామానికి చెందిన గుడాల ప్రసాద్. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి నివేదించేందుకే ఇచ్ఛాపురం మండలంలోలేని డొంకూరు నుంచి తిరుపతి జిల్లా తడ వరకు 700 కిలోమీటర్ల మేర యాత్ర చేపట్టానని ఆయన వివరించారు. కపిలి మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన గుడాల ప్రసాద్ ఈ సాహస యాత్రకు సిద్ధమయ్యారు. డొంకూరులో ఈనెల 13న ప్రారంభించిన ఈ సైకిల్ యాత్రికుడు శుక్రవారం గెడ్డపూరు గ్రామ తీరానికి చేరాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సైకిల్ యాత్ర ఉద్దేశ్యాన్ని, పట్టి పరిచారు. సాధారణ మత్స్యకార కుటుంబానికి చెందిన ప్రసాద్ మత్స్యకారులు పడే బాధలు కళ్లారా చూసినన్నాడు. అందుకే వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదించాలన్న లక్ష్యంతో ఈ సాహస యాత్రకు పూనుకున్నానన్నాడు. ఇప్పటి వరకు 55 కిలోమీటర్ల యాత్ర పూర్తి చేయగలిగానన్నాడు. సముద్ర తీరప్రాంత గ్రామాల్లో ఉన్న మత్స్యకారులతో కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నానన్నాడు. తాను కూడా మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వానిని తెలిపారు. గ్రామ పెద్దలు వంక కామేశ్వరరావు, పిచ్చుక శాంతరావు, పిచ్చుక గోపాలరావు, వంక రర్క, యువకులు పిచ్చుక కిరణ్, తర్ర ఉదయ్, సారుగు అనిల్, పిచ్చుక ఈశ్వరావు , గెడ్డపూరు గ్రామ మత్స్యకారులు సాహస యాత్రికుడు ప్రసాద్ కు అభినందనలు తెలియజేసారు.

వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు

- భక్తుల రద్దీతో కళకళలాడిన శ్రీముఖలింగం రామాలయం

జలుమూరు, మార్చి 27 (బ్రా): జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దర్శనార్థం అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు ముందుగానే సిద్ధం చేశారు. ఉదయం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి పంచిరి రాట కార్యక్రమంతో ఉత్సవాలను ప్రారంభించారు. వేదశాస్త్ర పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక క్రతువులు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని కనులపిండుగా నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అభిషేకాలు, అర్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించగా, విన్నారులు రామాయణంలోని ఘట్టాలను నాటిక రూపంలో ప్రదర్శించి అందరినీ అకట్టుకున్నారు. ఈ నాటికలను నమర్థంగా సిద్ధం చేసిన ప్రయాంక మేడం, కృష్ణవేణి మేడంలకు రామాలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విన్నారులను కమిటీ సభ్యులు, భక్తులు అభినందిస్తూ ఆకీచ్చులు అందించారు.గ్రామస్థులు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. అదేవిధంగా జలుమూరు మండలం వ్యాప్తంగా గ్రామగ్రామాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించుకున్నారు.

చౌదరి బాబ్జిని తక్షణమే అరెస్టు చేయాలి

- జర్నలిస్టుపై దాడిని ఖండించాలి

- సీనియర్ జర్నలిస్టు శంకరరావుకు న్యాయం చేయాలి

-జర్నలిస్టు ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో ప్లకార్డులతో నిరసన

శ్రీకాకుళం, మార్చి 27 (బ్రా): సీనియర్ జర్నలిస్టు, సంపాదకుడు దోల శంకర్‌పై దాడికి పాల్పడిన టీడీపీ నాయకులు చౌదరి బాబ్జిని తక్షణమే అరెస్టు చేయాలని జర్నలిస్టు ఐక్యవేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా నగరంలోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం జర్నలిస్టు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. చౌదరి బాబ్జి అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్నారని, టీడీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్ కారును వినియోగిస్తున్నారని తెలిపారు. బ్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ రోడ్డుకు అడ్డంగా పెట్టిన కారును పక్కకు తీయాలని కోరిన సీనియర్ జర్నలిస్టుపై దాడికి పాల్పడడం చూస్తే చౌదరి బాబ్జిలో ఉన్న అధికార మదం కన్పిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, వీటిని తీవ్రంగా ఖండించాలని పత్రికా సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు డిమాండ్ చేస్తున్నారు. రిపోర్టర్లు, ఫొటో జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని, దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ దాడిని ఖండిస్తూ రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, పోలీసులు తక్షణమే చౌదరి తీసుకొని నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని, అవసరం అనుకుంటే నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధంగా తెలిపారు. విజయవాడలోని జర్నలిస్టుల రాష్ట్ర సంఘాల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దా డోల అప్పన్న, దోల శంకర్, దా తిత్తి ప్రవీణ్ కుమార్, ఓంపురి రమేష్, బాలకృష్ణపట్నాయక్, గణపతి, లక్ష్మణరావు, కిపన్ మూర్తి, అకుల కృష్ణ, రాము, అకుల మాధవ, బొడ్డపల్లి రాజేష్, రాజా, ఎమ్మెల్సీ వేణు, ఆలీ బేగ్, గుండదాల మోహన్, కృష్ణమోహన్, రత్న గణపతి, లక్ష్మణ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.

Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546